# వ్యత్యాసం

మధ్యాహ్నం సమయం ఇంట్లో పనంతా ముగించుకుని భోం ి కాసేపు నడుం వాల్చాను. కాలింగ్ ెల్ మోగ టంతే వెళ్ళి తలుపు తీశాను. ఎదురుగా 'సంధ్య!'

"రా! రా! లోపలికి" అం ూ కుర్చీ ముందుకు జరిపాను కూర్చోం న్నట్లుగా!

సంధ్య వాళ్ళిల్లు మా ఇంటికి ుగిళ్ళవతల వుంటుంది. ఈ కాలనీలో మేం ఇల్లు క కున్నప్పటినుండీ మా ఇద్దరిమధ్యా స్నేహం కుదిరింది. తీరిక సమయాల్లో ఇద్దరం పిచ్చాపాటి మాట్లాకుంటూ ఉంటాం.

"ఏమిటి" అన్నట్లు చూశాను సంధ్య వంక. నాకు తెలుసు తను ఏదో సమస్య ఉంటేగాని రాదు.

"ఆ ఏముందీ. పిల్లల పరీక్షలు మొదలవుతున్నాయి. ఎలా రాసారో, ఏమో! మంచి ర్యాంకు వస్తుందో రాదో!" అంటూ మొరపెట్టుకుంది.

వాళ్ళ పిల్లలు చదివేది మూడు, నాలుగు తరగతులు. ఈమాత్రానికే ఎమ్‌సెట్ రానంతగా ఫీలయిపో తోంది. ఆ మాటే అన్నాను.

"అంతగా ఫీలయేదేముంది స ్యా! చిన్నక్లాసులే కదా! దగ్గర కూర్చోపెట్టుక చదివించు" అంటూ ఒక ఉచిత సలహా ఇచ్చాను.

"అదికాదు, నా బాధ నీకేం తెలు ది. ఇప్పుడు మా అత్తగారు వస్తుందిట. ఆవిడ వచ్చిం ంటే చాలు. ఆ సీరియల్, ఈ సీరియల్ అంటూ టీవీ వదలదు. ఆవి డలా టీవీని పెద్ద సౌండుతో పెట్టుక్కూ ుంటే పిల్లలు ఎలా చదువుతారు చెప్పు?" అంటూ ఈ లు విషయం బయటపెట్టింది.

సంధ్య అత్తగారు కొన్నాళ్ళు వీళ్ళదగ్గర, కొన్నాళ్ళు పెద్ద కొడుకు దగ్గర ఉంటుంది. తన మాటల్లోని గూఢార్థం నాకు కూడా అర్థమయింది.

"అదికాదు సంధ్యా! మీ అత్తగారు టీవీ చూస్తే నీకేంటి నష్టం? నువ్వు పిల్లల్ని తీసుకుని వెళ్ళి వేరే రూములోనో, పెరట్లోనో కూర్చోపెట్టి చదివించవచ్చుగా!"



అన్నాను.

"ఆ..అది కాదు. అయినా ఆవిడ ఇప్పుడెందుకు రావటం చెప్పు? అక్కడే ఉండొచ్చు కదా! మావారికి చెప్పినా వినిపించుకోకుండా వాళ్ళమ్మని తీసుకు వస్తానం టారు. పరీక్షలయిన తర్వాత తీసుకురావచ్చు కదా!" అంది.

అంటే పరీక్షలయిన తర్వాత వేసవి సెలవలంటూ తను పిల్లల్ని తీస్కొని పుట్టింటికి చెక్కేస్తుంది. అప్పుడు ఆ ముసలావిడ వచ్చినా తనే వండి కొడుక్కి పెట్టి, తనూ తినాలన్నమాట. ఎంత తెలివిగా మాట్లాడుతోందీ సంధ్య! అంటే తన అత్తగారు రావటం వలన పిల్లల చదువుకి ఆటంకమవుతుందని వంక పెడ్తోందిగానీ, ఆవిడ రావటం సంధ్యకే ఇష్టంలేదన్నమాట.

సంధ్యతో ఆర్గ్యూ చేయటం ఇష్టం లేక నేనే టాపిక్ మార్చేశాను. వారంరోజుల తర్వాత పిల్లలందరికీ పరీక్షలు మొదలయ్యాయి. ఎంత ఇంటిపనిలో నిమగ్నమైనా, గుర్తొచ్చినప్పుడు సంధ్య అత్తగారు వచ్చి ిందో, లేదో అను కుంటూనే ఉన్నాను.

ఆరోజు సాయంత్రం దొడ్లో కాచిన నిమ్మకాయలు తీసుకుని సంధ్య వాళ్ళింటికి వెళ్ళాను. టీవీ సౌండు రోడ్డు మీదకి వినపడుతోంది. వాళ్ళత్తగారు వచ్చిందేమో, లేకపోతే పరీక్షల టైంలో టీవీ పెట్టరే! అనుకుంటూ లోపలికె ళ్ళాను.

సంధ్య, పిల్లలు, ప్రక్కన ఒక పెద్దా విడ. అందరూ సోఫాలో కూర్చుని టీవీ చూస్తున్నారు. ఆవిడ ఎవరన్నట్లు ప్రశ్నా ర్థకంగా సంధ్య వంక చూస్తుండగానే "రా! శారదా! ఈవిడ మా అమ్మ. నువ్వు ఎప్పుడూ చూడలేదు కదూ! నిన్ననే వచ్చింది. పరీక్షలయ్యాక అందరం కలిసి అమ్మా వాళ్ళింటికి వెళ్తాం" అంటూ చెప్పుకుపోతోంది.

వెంటనే నాకు ఆరోజు మధ్యాహ్నం మా ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ స్ఫురణకు వచ్చింది.

పరీక్షల టైంలో తన తల్లి వస్తే పాడవని చదువులు అత్తగారొస్తే పాడైపోతాయి.

నాకు మాత్రం తన కొడుకులిద్దరూ చల్లగా బ్రతకా లని కనపడిన దేవుడినల్లా మొక్కుతూ, ఉపవాసాలతో ఆరోగ్యాన్ని అంతమొందించుకుంటున్న సంధ్య అత్తగారి ముఖం కళ్ళల్లో మెదిలింది.

-ఉమశ్రీ
(హైదరాబాద్)



